క్లుప్తంగా

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన సాయి భక్తులు

కె.కోటపాడు: వి.సంతపాలెంలో మజ్జిగ చలివేంద్రాన్ని మాజీ సర్పంచ్ వేచలపు సింహాద్రప్పడు మంగళవారం ప్రారంభించారు. వేసవి దృష్ట్యా పాదచారుల దాహార్తిని తీర్చేందుకు సత్య సాయి భక్తులు సామాజిక బాధ్యతతో దీన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గ్రామాల ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



పాడి గేదె కళేబరం వద్ద బాధిత పాడి రైతు

దేవరాపల్లి: రైవాడ జగనన్న కాలనీలో మంగళవారం విద్యుత్ షాక్‌కు గురై పాడి గేదె మృతి చెందింది. ఇక్కడ వనుమురెడ్డి ఈశ్వరమ్మకు చెందిన పాడి గేదె మేత మేస్తుండగా, ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ వైర్ తగలడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేదె కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు పశువైద్య సహాయకులు అప్పారావు, సురేష్ తెలిపారు. రోజూ 8 లీటర్ల పాలు ఇచ్చేదని, ప్రస్తుతం చూడితో ఉందని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. పాడి గేదె మృతితో జీవనాధారం కోల్పోయామని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరింది.

జగనన్నది వివక్ష లేని పాలన



గొండుపాలెంలో ఫ్యాన్‌కు ఓటు వేసే విధానాన్ని వివరిస్తున్న శ్రీను, నాయకులు

కె.కోటపాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వివక్ష లేకుండా సంక్షేమాన్ని అందించడంతో గ్రామాలను అభివృద్ధి చేశారని మాజీ సర్పంచ్ వంటాకు శ్రీను అన్నారు. ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధలకు మద్దతుగా మంగళవారం గొండుపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవీఎం నమూనాలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఎంపీ, ఎమ్మెల్యే ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ డైరెక్టర్ దొగ్గ ఉమాశంకర్, ఎంపీటీసీ వంటాకు నారాయణమ్మ పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటుహక్కు వినియోగించుకోండి



సీతయ్యపేటలో ఓటు హక్కుపై చైతన్యం కల్పిస్తున్న సీఐ అప్పలనాయుడు

బుచ్చెయ్యపేట: ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కొత్తకోట సీఐ ఎల్ అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం సీతయ్యపేటలో పోలీసు కవాతు నిర్వహించారు. రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజలకు ఓటు హక్కు విలువపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పోలింగ్ రోజున ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఎటువంటి గొడవలు పడకుండా శాంతియుత వాతావరణంలో ఓటు వేయాలన్నారు. ఎస్ఐ డి. ఈశ్వరరావు పాల్గొన్నారు.

18న గ్రీన్‌క్లబ్ దశాబ్ది వేడుకలు

అనకాపల్లి: స్థానిక గాంధీనగరం లయన్స్‌క్లబ్ హాల్లో ఈనెల 18న సాయంత్రం 5 గంటలకు గ్రీన్‌క్లబ్ అనకాపల్లి దశాబ్ది వేడుకల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు క్లబ్ వ్యవస్థాపకుడు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పిచ్చుకల సంతతి పరిరక్షణలో భాగంగా ధాన్యపు కుంచెల తయారీపై శిక్షణ కార్యక్రమం, క్లబ్‌లో 75 వసంతాలు నిండిన పర్యావరణ హితులు, సమాజ చైతన్య వారధులకు వజ్రో త్సవ ఆత్మీయ సత్కారం, ఆటల పోటీలు, వివిధ రకాలైన పర్యావరణ హిత స్టాళ్ల ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నాడు-నేడు.. ప్రగతి చూడు!



రావికమతం: భోజనం ముందు తర్వాత విద్యార్థుల చేతులు కడుక్కునేందుకు ప్రత్యేక సౌకర్యం



డెవలప్‌మెంట్ వాచ్

కె.కోటపాడు/రావికమతం: మనబడి నాడు–నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడుల రూపురేఖలు మారిపోయాయి. గ్రామాల్లో ఇవి ఆధునిక సౌకర్యాలతో కార్పొరేట్ సొబగులు అద్దుకున్నాయి. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలన్న సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బందుల దొడ్లులా ఉన్న పాఠశాలల తరగతి గదుల్లో బెంచీలు, ఫ్యాన్లు, డిజిటల్ బోర్డులు, అధునాతన టాయిలెట్లు, మినరల్ వాటర్, సుందరీకరణ వంటి ఎన్నో సౌకర్యాలు కల్పించారు. ట్యాబ్‌లు, ఇంగ్లిషు మీడియం విద్యతోపాటు ఐబీ సిలబస్ నడేసరి.. వీటితోపాటు విద్యార్థులకు యూనిఫాం, బ్యాగులు, పుస్తకాలు, బూట్లు, పౌష్టికాహారం అందిస్తున్నారు.

ఐదేళ్లలో అభివృద్ధి చెందిన వాటిలో కొన్ని..

- కె.కోటపాడు మండలం ఎ.కోడూరు హైస్కూల్‌లో నాడు–నేడు నిధులు రూ.60 లక్షలతో అభివృద్ధి చేశారు. ఈ పనులు చేపట్టక ముందు హైస్కూల్‌లో 6 నుంచి 10 తరగతులకు 480 మంది విద్యార్థులు చదువులు సాగించగా, ప్రస్తుతం వారి సంఖ్య 540 మందికి పెరగడం గమనార్హం.
- రావికమతం మండలంలోని నాడు–నేడు మొదటి విడతలో 31 పాఠశాలలు, రెండో విడతలో 19 పాఠశాలలను రూ.27 కోట్లతో అభివృద్ధి చేశారు.



కె.కోటపాడు: మూత్రశాలలు



కె.కోటపాడు: గత టీడీపీ పాలనలో పెంకులూడిన పాఠశాల భవనం(ఫైల్)



రావికమతం: సుందరంగా కన్పిస్తోన్న కొత్తకోట హైస్కూల్

పోస్టల్ బ్యాలెట్ వేసిన 1,120 మంది

మాడుగుల: నియోజకవర్గంలో రెండో రోజు 1,120 మంది ఉద్యోగులు మంగళవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 2,372 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోగా, మొదటిరోజు 735 మంది, రెండో రోజు 1,120 మంది ఓటు వేశారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జి.వి.సత్యవాణి తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

చోడవరం రూరల్: దేశంలోని పేదలు, బలహీన వర్గాలకు ఎప్పటినుంచో అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిందిగా చోడవరం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి జగతా శ్రీనివాసరావు అభ్యర్థించారు. మంగళవారం ఆయన వెంకన్నపాలెంలో పోలమాంబ ముఠా కార్మికులను కలసి ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు. దేశాభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు తిరిగి చూస్తున్నారన్నారు. ఈ నెల 13న ఎన్నికల్లో రెండు ఓట్లు కాంగ్రెస్ గుర్తులపై బటన్ నొక్కి వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. సీపీఎం నాయకుడు ఎస్ఏనాయుడు, ఈ చిరంజీవి, పడాల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

జోరువానలోనూ ధర్మశ్రీ ఎన్నికల ప్రచారం



కొమరవోలులో వర్షం పడుతున్నా గొడుగులు పట్టుకుని ధర్మశ్రీ ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

- మోసపూరిత టీడీపీపై తీవ్ర స్థాయిలో ధ్వజం
- ప్రతి ఇంటికీ సంక్షేమం ఘనత వైఎస్సార్‌సీపీదే అని ఉద్ఘాటన

రోలుగుంట: జోరువానలోనూ చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తన వాగ్ధాటితో టీడీపీ అవినీతిపై ఎక్కడికక్కడ ఎండగడుతూ చంద్రబాబు మోసాల తీరును ప్రజలకు వివరించారు. మండలంలో ఎస్.కొత్తూరు, మునిపల్లి, బల్జిపాలెం, గుర్రాలపాలెం, జగ్గంపేట నాయుడుపాలెంలో మంగళవారం మధ్యాహ్నం వరకూ, రాత్రికి అడ్డసరం, కంచుగుమల, కొంతలం, శరభవరం, రోలుగుంటలో గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కొమరవోలులో నిర్వహించిన ప్రచారంలో ధర్మశ్రీకి అడుగడుగునా పూలవర్షం కురిపించి మహిళలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రచారం రథం ఎక్కి మాట్లాడుతుండగా జోరున వర్షం మొదలైంది. అయినప్పటికీ గొడుగు పట్టిన ధర్మశ్రీ ప్రభుత్వ సంక్షేమాలు, అమలు, ప్రజలకు వలంటీర్ వ్యవస్థ వల్ల చేసిన మేలు గురించి వివరించారు. రైతులకు సంపూర్ణ హక్కులు కల్పించేందుకుగాను ల్యాండ్ టైటిలింగ్ యాక్టు సక్రమంగా అమలు కానుందన్నారు. ఈ యాక్టు మంచిదేనని, రైతులకు న్యాయం చేసేందుకే తీసుకొచ్చినట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ నాయకులు చెబుతుంటే, దీని అమలు ద్వారా జగన్‌మోహన్‌రెడ్డి రైతుల భూములు లాక్కుంటున్నాడని ఎన్నికల్లో ఓట్ల కోసం టీడీపీ నాయకులకు దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతే కాకుండా చంద్రబాబునాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి ఇచ్చిన హామీ కాని ప్రజలకు చేసిన మేలు కాని ఏమీ లేదన్నారు. సీఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు పరచడమే కాకుండా ఇవ్వని హామీలు కూడా అమలు చేశారన్నారు. పార్టీ రహిత పాలన అందించి అన్ని వర్గాల వారి నుంచి మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. వలంటీర్ వ్యవస్థతో ప్రజలకు అనేక రకాల మేలు చేస్తుంటే వారిపైనా ఫిర్యాదు చేయడంతో వారి సేవలు ఆగిపోయాయన్నారు. దీంతో రెండు నెలలు గా పింఛనుదారులు పడుతున్న ఇక్కట్లు మనం స్వయంగా చూస్తున్నామన్నారు. ప్రజలు గమనించి తమ రెండు ఓట్లు బటన్ నొక్కి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి చోడవరం ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా ముత్యాల నాయుడిని భారీ మెజార్టీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు.



అడ్డసరంలో చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మశ్రీకి హారతులిస్తున్న మహిళలు

ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు, నాయకులు గొర్లె చెల్లంనాయుడు, గొర్లె వెంకట రామన్, పోతల రాజశేఖర్, బగుడు వెంకట రమణ, కుంచంగి హరిబాబు, మామిడి అప్పలనాయుడు, వడ్డాది సతీష్, పరవాడ చిన్ని, విస్సారపు కృష్ణ, కుంచంగి హరిబాబు, బంటు నానాజీ, దోసపత్ని వరలక్ష్మి, రాజు, చినరాయుడు, పోతల లక్ష్మీశ్రీనివాస్, మద్దు తాతబాబు, చెట్టుపల్లి వెంకట్రావు, మద్దు శివ, పిల్లి శ్రీను, కాల్ల నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం మేలు కోరే జగనన్ననే గెలిపిద్దాం

- మైదాన, గిరిజన గ్రామాలకు తారురోడ్లు
- ప్రతి ఇంటికీ మంచినీటి సదుపాయం
- 14 పంచాయతీల్లో మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ ఎన్నికల ప్రచారం



ప్రచారంలో జగనన్న పాటకు ఉత్సాహంతో డ్యాన్స్ చేస్తున్న మహిళలు



గరిశింగి ప్రచారంలో మాట్లాడుతున్న మాడుగుల వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ

దేవరాపల్లి: జనం మేలు కోరే జగనన్ననే ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ మాడుగుల ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ కోరారు. సంక్షేమ పథకాలన్నీ మరలా కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మండలంలో ములకలాపల్లి, కొత్తపెంట, ఎన్. గజపతినగరం, ఎం. అలమండ, చిననందిపల్లి, తెనుగుపూడి, వెంకటరాజుపురం, గరిశింగి, చినగగంవరం, వాకపల్లి, తిమిరాం, కలిగొట్ల, బోయిలకింతాడ, వేచలం, మామిడిపల్లి గ్రామాల్లో మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళల కోలాటం, తీన్‌మార్ వాయిద్యాలు నడుమ మహిళలు పూలు జల్లి, తిలకం దిద్ది, హారతులు పట్టి తమ ఇంటి ఆడబిడ్డగా అపూర్వ స్వాగతం పలికారు. గ్రామగ్రామాన ప్రజలు అధిక సంఖ్యలో తరలిరాగా, అనురాధకు మద్దతుగా మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు చేపట్టిన భారీ బైక్ ర్యాలీతో పండుగ వాతావరణం నెలకొంది. జైజగన్, జైబూడి, జై అనురాధ నినాదాలు హోరెత్తాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గ చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మైదాన ప్రాంత శివారు గ్రామాలతోపాటు గిరిజన పల్లెలకు సైతం తారురోడ్లు నిర్మించిన ఘనత డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడుకే దక్కిందన్నారు. గ్రామాల్లో నూతన మంచినీటి ట్యాంక్‌లు నిర్మించడంతో ప్రతీ ఇంటికి కుళాయి నీరు సదుపాయాన్ని కల్పించారన్నారు. నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే తన తండ్రి బూడి ముత్యాల నాయుడును ఎంపీగా, తనను ఎమ్మెల్యేగా ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మమ్మల్ని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం లభిస్తుందన్నారు. స్థానికేతరులైన బీజేపీ, టీడీపీ అభ్యర్థుల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. జెడ్పీటీసీ కర్రి సత్యం, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, వైస్ ఎంపీపీలు చింతల బుల్లిలక్ష్మి, ఉగ్రాకుల గంగా భవానీ, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి రొంగలి నారాయణమ్మ, సర్పంచ్‌లు రొంగలి వెంకటరావు, గొర్లె అన్నపూర్ణ, చిరికి లక్ష్మి, దాడి జగన్, పోతల చెల్లయ్యమ్మ, తాడి సామాలు, దాసరి సంతోష్‌కుమార్, గూడెపు రాము, బుగత రాజేశ్వరి, రెడ్డి సూర్యనారాయణ, గొర్రుపోటు సుధారాణి, నాగిరెడ్డి శతారినాయుడు, కర్రి సూరినాయుడు, కాటిపాం పెదనాయుడు, మాజీ సర్పంచ్ పోతల లక్ష్మీశంకర్, ఎంపీటీసీలు మజ్జి దేవి, పోతల వెంకటరావు, పాటీల ఈశ్వరమ్మ, కోలా గోపి, పంచాడ సింహాచలంనాయుడు, రుత్తల లక్ష్మి, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఆర్.వి.కె. నాయుడు, చింతు రాము పాల్గొన్నారు.



చినగంగవరంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ ప్రచారంలో పాల్గొన్న అధిక సంఖ్యలో మహిళలు

వైఎస్సార్‌సీపీ హయాంలోనే మాడుగుల అభివృద్ధి

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ ప్రచారం

మాడుగుల: వైఎస్సార్ సీపీ హయాంలోనే మాడుగుల పట్టణం ఎంతో అభివృద్ధి చెందిందని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ అన్నారు. మంగళవారం ఉదయం మాడుగుల పట్టణంలో ఆమె ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. పొలాల్లో రైతులు వద్దకు వెళ్లి సీఎం జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. తన తండ్రి డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు రూ.100 కోట్లతో మాడుగుల పట్టణం రూపురేఖలు మార్చారన్నారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీ అభ్యర్థిగా ముత్యాలనాయుడును, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు వేమవరపు రామధర్మజ, ఏఎంసీ చైర్మన్ శానాపతి కొండలరావు, పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పొలిమేర విజయలక్ష్మి, కుక్కర మహేశ్వరి, సర్పంచ్ ఎడ్ల కళావతి, నాయకులు జవ్వాది వరహాలు, ఎడ్ల హేమంత్‌కుమార్, కొట్యాడ భాస్కరరావు, పెరుమళ్ల వెంకటరావు, నూతిగట్టు నాగశంకర్ పొలిమేర చిన్నారావు, సయ్యపురెడ్డి సత్తిబాబు, పుట్టా మురళి, తదితరులు పాల్గొన్నారు.



మాడుగులలో రైతులతో మాట్లాడుతున్న అనురాధ

వైఎస్సార్‌సీపీ గెలుపుతోనే సంక్షేమ పథకాలు



చీడికాడలో ఎన్నికల ప్రచారం చేస్తున్న నాయకులు

చీడికాడ: వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, ఈర్లె అనురాధలకు మద్దతుగా చీడికాడలో మంగళవారం రాత్రి వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రస్తుత సంక్షేమ పథకాలు అమలు కావాలంటే వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు పరువాడ మహేష్, పరువాడ రామారావు, పరువాడ ప్రసాదరావు, బొడ్డు కనకయ్య, పాల సొసైటీ అధ్యక్షుడు పరువాడ అప్పారావు, స్థానిక నాయకులు, గ్రామస్తులు, బూత్ కన్వీనర్లు, అభిమానులు పాల్గొన్నారు.

అబద్ధాల కోరు చంద్రబాబు మాటలు నమ్మొద్దు

- ఎన్నికల ప్రచారంలో గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ కన్నబాబు

బుచ్చెయ్యపేట: అబద్ధాల కోరు, పచ్చి మోసగాడు చంద్రబాబునాయుడు మాటలు నమ్మొద్దని, మాట మీద నిలబడి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న జగనన్నకు ఓటు వేసి గెలిపించాలని గోవాడ సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ దొండా కన్నబాబు కోరారు. మంగళవారం వడ్డాది మేజర్ పంచాయతీలో చోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి కరణం ధర్మశ్రీ, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల ఓటర్లను అభ్యర్థించారు. పార్టీ మండల నాయకులతో కలిసి మంగళవారం ఆయన ఇంటింటా ఎన్నికల ప్రచారం చేపట్టారు. గత టీడీపీ పాలనలో చంద్రబాబునాయుడు డ్వాక్రా, రైతు రుణమాఫీ చేస్తానని, ఇంటికొక ఉద్యోగం, నెలకు రూ.2 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి అందరిని మోసం చేశాడన్నారు. కరోనా కష్టకాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకపోయినా జగనన్న నవరత్నాలతోపాటు పలు అభివృద్ధి పనులు చేసి మాట మీద నిలబడ్డ మొనగాడిగా నిలిచారన్నారు. ఇప్పుడు మరలా ఎన్నికల్లో గెలవాలని చంద్రబాబు లేనిపోని వాగ్దానాలు ఇస్తున్నాడని ప్రజలు మోసపోవద్దన్నారు. జెడ్పీటీసీ దొండా రాంబాబు, వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి, ఎంపీటీసీలు కోరుకొండ రమణ, ఇంటి అప్పారావు, నాయకులు సయ్యపురెడ్డి కొండబాబు, గుమ్మిడి ప్రసాద్, బాలాజీ, శంకర్రావు, వరలక్ష్మి, కాశి, నాగేష్, భవాని పాల్గొన్నారు.



వడ్డాదిలో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కన్నబాబు

కూల్ కూల్..

వలుచోట్ల కురిసిన వర్షం



వడ్డాది వంతెనపై చేరిన వర్షం నీరు



ఘాట్‌రోడ్డు జంక్షన్‌లో కురుస్తున్న వర్షం



రావికమతంలో కురుస్తున్న వర్షం

రావికమతం: ఎండలతో ఉక్కిరి బిక్కిరైన ప్రజలు వాతావరణం మార్పుతో కూల్ కూల్ అయ్యారు. మండల వ్యాప్తంగా మంగళవారం ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచే దట్టమైన మబ్బులు కమ్ముకుని ఆపై ఒక్కసారిగా జల్లులు పడటంతో ప్రజలు సేద తీరారు.

బుచ్చెయ్యపేట: మండలంలో సోమవారం రాత్రి చిరుజల్లులు కురవగా, మంగళవారం ఉదయం ఈదురుగాలులతో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. పలు గ్రామాల్లో రోడ్లపై వర్షం నీరు చేరింది. ఈ వర్షం వేసవి దుక్కులకు పశుగ్రాసం పెరగడానికి ఉపయోగకరంగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

మాడుగుల రూరల్: మండలంలో కురిసిన వర్షంతో వాతావరణం చల్లబడింది. వర్షంతోపాటు ఉరుములు, మెరుపులు, పిడుగుల శబ్దంతో ప్రజలు ఆందోళన చెందారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

అమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు



కశింకోటలో నూకాంబిక అమ్మ వారికి పూజలు నిర్వహిస్తున్న వ్యవస్థాపక ధర్మకర్త వేగి శివగణేష్

కశింకోట: గంధ అమావాస్యను పురస్కరించుకుని స్థానిక నూకాంబిక అమ్మ వారి ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి కుటుంబ సభ్యులతో తరలి వచ్చి అమ్మ వారిని దర్శించుకుని, తల నీలాలు, చీరలు, రవికెలు, అరటి గెలలు సమర్పించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మ వారిని ఆభరణాలతో అలంకరించి ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త వేగి శివ గణేష్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం కూడా గంధ అమావాస్య ఉండడంతో దర్శనానికి రానున్న భక్తుల కోసం అన్ని సౌకర్యాలతో ఏర్పాట్లు చేశామని గణేష్ తెలిపారు.

పోరాట స్ఫూర్తి అల్లూరి

కోటవురట్ల: విప్లవ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజును స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని జైభారత్ నాయకులు గుడాల వెంకటరమణ, మైలపల్లి త్రిమూర్తులు అన్నారు. జల్లూరులో అల్లూరి సంస్థ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.

గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం



వీరనారాయణంలో ప్రచారం చేస్తున్న నాయకులు

మాడుగుల రూరల్: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతుగా గ్రామాల్లో పార్టీ నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం వీరనారాయణంలో ప్రజా ప్రతినిధులు, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్ల సారథ్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లె అనురాధ, ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడులను గెలిపించాలని పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి విస్సారపు రామారావు, నాయకులు దాసరి రాజు, దాడి మహేష్ కోరారు.



తాటిపర్తిలో ప్రచారం చేస్తున్న మాజీ సర్పంచ్

తాటిపర్తిలో మాజీ సర్పంచ్ అల్లంగి సంజీవ్ సారథ్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తాటిపర్తి శివారు గ్రామాల్లో ఏఎంసీ డైరెక్టరు శీరా సన్నెమ్మ, తలుపులునాయుడు ప్రచారం చేశారు.